కందుకూరు ఘటన బాధాకరం

మాజీ ఎమ్మెల్యే పాపారావు

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటనలో అపశృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే పాపారావు తెలిపారు. ఆ ఘటనలో అమరులైన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు సంతాపం తెలియ జేసారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని, అమరులైన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

సబ్‌జైల్‌లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని క్లబ్ రోడ్ నందు గల సబ్ జైల్‌ను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి మేరీ సారాధానమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలతో మాట్లాడుతూ ఆవేశంలో చేసే చెడు పనులకు జైలుకు రావాల్సి ఉంటుందని, మీరు జైల్‌కు రావడం వలన మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురవుతున్నారని, చేసే పనిలోనే ఈ పని కరెక్టా కాదా అని ఆలోచిస్తే మీరు జైల్‌కు రావలసిన అవసరం ఉండదని తెలిపారు. ఇక్కడ సదుపాయాలు బాగున్నాయా, మీకు అనారోగ్య సమస్యలు వస్తే డాక్టర్స్ వస్తున్నారా లేదా అని అడిగారు. స్టోర్ రూమ్‌ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెంట్ యూ లింగారెడ్డి, న్యాయవాది ఎం.పిచ్చయ్య యాదవ్, డి.సిద్దయ్య, పారాలీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధరావు, కోర్ట్ సిబ్బంది వరలక్ష్మి, కాశి, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఏపీటీఎఫ్ నూతన డైరీ మరియు కాలెండర్‌లను సీఎస్‌పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, సీఎస్‌పురం ఎండీఓ ఈశ్వరమ్మలు గురువారం ఆవిష్కరించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అన్ని రకాలుగా సహకరిస్తామని, ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాజుల తిరుపాలు, బోయమడుగుల సర్పంచ్ బొట్ల చిరంజీవి, పెరుగు సుబ్బరామయ్య, సర్పంచ్ యనమల సుబ్బయ్య, ఏపీటీఎఫ్ కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, మండల శాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జెయస్ ఆనంద్ మండల ఏపీటీఎఫ్ నాయకులు డి.సుబ్బరాయుడు, పి.మాలకొండయ్య, బి శ్రీనివాసులు, బి.రవీంద్ర, జి.రామకృష్ణ, బి శివప్రసాదా చారి, గాంధీ, ఎలికా శ్రీను, హమ్మద్, బి చిన్న నారాయణ, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

రవికిరణ్‌కు సన్మానం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల సబ్ సెంటర్ నందు ఇటీవల మార్కాపురం తాలూకా యూనిట్ ఏ.పి.యన్.జి.ఓ అసోషియేషన్ ఎన్నికల నందు యూనియన్ ట్రెజరర్‌గా ఎన్నిక అయిన జె.రవికిరణ్‌ను గురువారం స్థానిక సబ్ సెంటర్ నందు కొర్రపాలు వైద్యాధికారి డాక్టర్ శంకర్‌రెడ్డి మరియు వైద్య సిబ్బంది కలసి దోర్నాల మండల వైద్య ఉద్యోగులు సన్మానించారు. చింతల, కొర్రప్రోలు, దోర్నాల సి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన జడ్పీటీసీ ఇందిర

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని నాగెళ్ళముడుపు గ్రామంలో ఉన్న ఎంపీపీ, ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని తర్లుపాడు మండల జడ్పీటిసి వెన్న ఇందిర హనుమారెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అందజేస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కోసం ఏఏ సమస్యలు ఉన్నాయో ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచిగా, శుచిగా తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని జడ్పిటిసి వడ్డించారు. అనంతరం జడ్పిటిసి వెన్నా ఇందిరా హనుమారెడ్డిలు ఆ గ్రామానికి చెందిన మండల ఉపాధ్యక్షురాలు కందుల సుజాతను, గ్రామ సర్పంచ్ బాల సుబ్బమ్మను, గ్రామ ఉపసర్పంచ్ సిహెచ్ శ్రీనివాసులును, మాజీ గ్రామ సర్పంచ్ కె.బాలగోరారెడ్డిని, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ గంట వెంకటరెడ్డిలను నూతన సంవత్సర శుభాకాంక్షలు దుశ్శాలువులతో ముందుగా తెలిపారు. రాష్ట్ర వైఎస్‌ఆర్సిపి కార్యదర్శి వెన్న హనుమారెడ్డి, మండలమాజీ ఎంపీపీరావి భాషపతిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి వెలుగొండారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే అక్బర్ అలీ. వైఎస్‌ఆర్సిపి నాయకులు టి.అంజయ్య, బాలయ్యలు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధి సాధనకు

సన్నద్ధం కావాలి

పార్టీ శ్రేణులకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లా సమగ్ర అభివృద్ధికై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి సంతనూతలపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి నల్లూరి మురళి అధ్యక్ష వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జి.ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాను సర్వతో ముఖాభివృద్ధిని చేయటంలో పాలకులు వైఫల్యం చెందారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పనులు నత్త నడకలా సాగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యతను విస్మరించారన్నారు. దీంతో జిల్లాలోని పశ్చిమ ప్రాంతమంతా తాగునీరు సాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. అంతే కాకుండా దొనకొండలో నిర్మిస్తామని హామీ ఇచ్చిన దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ ను ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. అలాగే జిల్లాకు విశ్వవిద్యాలయం అదిగో ఇదిగో అంటూ ఉరిస్తున్నారే తప్ప నిర్మాణానికి తగిన నిధులు రాబట్టటంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారన్నారు. జిల్లాలో ట్రిబుల్ ఐటీ నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభించలేదన్నారు. కొత్తపట్నంలో ఫిషింగ్ టెర్మినల్ ఊసే లేదన్నారు. జిల్లాను పారిశ్రామికంగా, నీటి పారుదల రంగంలో ముందంజలో ఉంచటం, విద్య, వైద్య రంగాలలో ముందు వరసలో నిలపడంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల వద్ద గాని, అధికారుల వద్ద గాని సరైన ప్రణాళిక, చిత్తశుద్ధి లేవన్నారు. దీంతో జిల్లా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న తీరుగా అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందన్నారు. సిపిఐ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 2023 మార్చి నుండి పోరాటాలకు సన్నద్ధమవుతుందని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో భూముల రీ సర్వే పేరుతో ఖాళీ భూములు కబ్జాలకు రంగం సిద్ధమవుతుందన్నారు. చుక్కల భూముల సమస్యకు ఇప్పటికీ అధికారులు పరిష్కారాలు చూపలేదు అన్నారు. తెనాలి నుండి వస్తున్న భూమి హక్కు పథకాలపై ముఖ్యమంత్రి ఫోటో ముద్రించటం ఏంటని ఈశ్వరయ్య ప్రశ్నించారు. రానున్న కాలంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ జిల్లాలో సిపిఐ కార్యకర్తలు పార్టీ నిర్మాణంపై దృష్టి సాధించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, డి శ్రీనివాస్, అందే నాసరయ్య, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, ఎస్ డి మౌలాలి, పి.గోపి, ఆర్ రామకృష్ణ, ఎం విజయ, కె రమణ, పి.ప్రభాకర్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న టీవీపల్లి ఎస్ఐ ముక్కంటి

విశాలాంధ్ర-తర్లుపాడు : బైక్ నడుపుతూ యువకుడు అదుపుతప్పి కింద పడి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని సీతా నాగులవరం పాఠశాల సమీపాన జరిగింది. రాజ్యలక్ష్మి నగర్, మార్కాపురానికి చెందిన తిప్పిరెడ్డి వెంకటరెడ్డి తండ్రి కోటిరెడ్డి ఈయన బైకుపై మార్కాపురం నుండి తర్లుపాడు గ్రామానికి వెళ్లి తమ పనులు నిర్వహించుకొని తిరిగి మార్కాపురం వెళుతున్న సమయంలో సీతా నాగులవరం సమీపాన ఉన్న పాఠశాల దగ్గర మూలమలుపున ఉన్న సబ్బా వద్ద అదుపుతప్పి పడిపోవడం జరిగింది. దీంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న తాడివారిపల్లి ఎస్ఐ పి.ముక్కంటి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని స్థానికుల సహకారంతో తన వాహనంలో ఎక్కించుకొని చికిత్స నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలి వెళ్తుండగా మార్గమధ్యలో 108వాహనంలోకి క్షతగాత్రుడిని మార్చి ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ సమాచారం తెలుసుకొని వెంటనే స్పందించి యువకుడి ప్రాణం కాపాడేందుకు తనవంతు మిగుల కృషి చేసి తన మానవత్వాన్ని చాటుకున్న తాడివారిపల్లి ఎస్సై పి.ముక్కంటిని సీతా నాగులవరం గ్రామ ప్రజలు అభినందించారు.

నేడు విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-దర్శి : జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఉదయం 11.45లకు దర్శి మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు పి. ఏ సంధిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు.

కాకుమాని నాగరాజు కుటుంబానికి ముత్తుముల సంతాపం

విశాలాంధ్ర-గిద్దలూరు : కందుకూరు రోడ్ షోలో బుధవారం జరిగిన ప్రమాదంలో మరణించిన కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెంకు చెందిన, కాకుమాని నాగరాజు భౌతికాయానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి గురువారం ఉదయం నివాళులు అర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మరణించిన కాకుమాని నాగరాజు దహన సంస్కార ఖర్చులకు (మట్టి ఖర్చులకు) గానూ, పార్టీ ప్రకటించిన రూ.10 లక్షల రూపాయలలో, ముందుగా తక్షణ సహాయంగా రూ.50 వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అన్నీ విధాలుగా అండగా ఉంటుందని వారికీ భరోసానిచ్చారు. అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ఆర్థిక సాకారం అందచేశారు. వారితో పాటు టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఉన్నం వీరస్వామి, టీడీపీ నాయకులు ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి తహశీల్దార్ పుల్లారావును దూషించిన కనిగిరి మండలం ఎడవల్లి సర్పంచ్ కాసుల గురవయ్యను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్ చేశారు. గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్వో పుల్లారావును దూషించడం సరైన విధానం కాదని ఒక మండలానికి మెజిస్ట్రేట్ హెూదా కలిగిన వ్యక్తి అన్నారు.

యడవల్లి సర్పంచిపై చర్యలు తీసుకోవాలి

నల్ల రిబ్బన్లతో ఏపీ ఎన్జీవో సంఘ ఉద్యోగుల నిరసన

కనిగిరి సీఐ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి తహశీల్దార్ యు.పుల్లారావు, పంచాయతీ కార్యదర్శి అరవింద, చల్లగిరి గల వీఆర్వో మౌలాలిను ఎడవల్లి సర్పంచి కాసుల గురవయ్య చరవాణిలో బూతులతో తిట్ల దండకం చేయటంతో ఉద్యోగులు బుధవారం రాత్రి కనిగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై దాసరి ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులపై సర్పంచ్ వీరంగం సృష్టించడంతో ఏపీ ఎన్జీవో ఉద్యోగ సంఘాలు ఆగ్రహించి గురువారం సాయంకాలం నల్ల రిబ్బన్లతో నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా కనిగిరి తాలూకా ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు పిల్లి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను అశ్లీల పదజాలంతో తిట్టిన సర్పంచి కాసుల గురవయ్యను తక్షణమే అరెస్టు చేసి చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు వినతిపత్రం అందించారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు నిరసన ప్రదర్శనలు చేయాల్సి వస్తుందన్నారు. కనిగిరి ప్రజా సంఘాల నాయకులు, మహిళల సంఘాల ఆధ్వర్యంలో కనిగిరి పోలీస్ స్టేషన్ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులను అశ్లీల పదజాలంతో తిట్టిన సర్పంచి ని పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత కనిగిరి ఆర్డీవో కార్యాలయం నుంచి ఉద్యోగులు నల్లరి బండ్లతో ప్రదర్శన ర్యాలీగా కనిగిరి సిఐ కార్యాలయానికి చేరుకొని సర్పంచి కాసుల గురవయ్యను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. ఉద్యోగులపై రాజకీయ నాయకుల భౌతిక దాడులు సహించమని, సర్పంచిని చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, హజ్రత్ అలీ, రషీద్, రహమత్, ఉద్యోగులు పాల్గొన్నారు.

త్రిచక్రవాహనాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతులు మరియు వయో వృద్దులు సహాయ సంస్థ ఆధ్వర్యంలో మంజూరు చేయు మూడు చక్రాల మోటార్ వాహనాలకు లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం గురువారం ఒంగోలులోని ప్రకాశం భవనం కలెక్టరేట్ ప్రాంగణములో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ జి అర్చన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వారి ఆధ్వర్యములో జరిగిన ఈ ఇంటర్వ్యూలకు మార్కాపురం ఎర్రగొండపాలెం గిద్దలూరు నియోజకవర్గములకు సంబంధించి ఆన్‌లైన్‌లో 203 దరఖాస్తు చేసుకున్నారు. కాగా 156 మంది హాజరయ్యారు. వీరిలో 15మందికి సొంత వాహనములు గల వారు హాజరు కాగా వాటిని రిజెక్ట్ చేసినట్లు శ్రీమతి అర్చన తెలిపారు. ఈ కార్యక్రమములో డిఆర్డిఎ పిడి, జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వారు, జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా వైద్య శాఖ సమన్వయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-చీమకుర్తి : రెడ్ డ్రాప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం మాజేటి సువర్చల మార్కెట్ కాంప్లెక్స్ నందు గురువారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 159 మంది వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. 75000 విలువ చేసే మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మారం వెంకారెడ్డి హాజరైనారు. ఆయన మాట్లాడుతూ ఆర్డిఎఫ్ సమాజ అవసరాలు గుర్తించి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని ఆపద సమయంలో రక్తాన్ని అందించి ప్రజల ప్రాణాలను కాపాడు తున్నారని సమాజ సేవకు అంకితమై పనిచేస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక వైద్యులు డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ 6 సంవత్సరాల క్రితం స్థాపించిన ఆర్‌డిఎఫ్ సంస్థ ద్వారా ఇస్సర్ల శంకర చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలను ఆర్‌డిఎఫ్ సంస్థ ద్వారా చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే పారిశ్రామిక వేత్త చలువాది బదరీ నారాయణ మాట్లాడుతూ ఆర్‌డిఎఫ్ సంస్థ ద్వారా అత్యవసర సమయాలలో రక్తాన్ని అందిస్తూ జిల్లాలో మంచి గుర్తింపును పొందారని ముమ్ముందు మంచి కార్య క్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ శిబిరంలో రోగులకు రోగ నిర్ధారణ చేయడానికి చేయడానికి డాక్టర్ జీవన్ రెడ్డి డాక్టర్ జహంగీర్ సుల్తాన్ డాక్టర్ ఐ వెంకటేశ్వరరెడ్డి డాక్టర్ సిహెచ్ శ్యామసుందరిలు గుండెకు జీర్ణకోస ఊపిరితిత్తులు ప్రసూతి స్త్రీ వ్యాధులు కంటి వ్యాధులు సాధారణ వ్యాధులకు సంబంధించిన రోగ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ డ్రాప్ ఫౌండేషన్ ఫౌండర్ ఇస్సర్ల శంకర్ మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుండి ఎంతో మంది దాతల సహాయ సహకారాలతో రెడ్ డ్రాప్ ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నామని వారందరికీ ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను అని తెలిపారు. అలాగే వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు మున్సిపల్ కాన్సిలర్ పాటిబండ్ల గంగయ్య జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పేరం శ్రీనివాసరావు, ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకులు షైక్ ఖాదర్ బాషా మాజేటి సువర్చల దేవి ట్రస్టు చైర్మన్ హనుమాన్, చీమకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొత్రపు రాఘవరావు, చీమకుర్తి డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతక్రింది అశోక్ కుమార్ పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలోను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జడ్పీటిసి మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. గురువారం కనిగిరి మండలం గురువాజీపేట ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా విద్యార్థులతో పోటీపడేలా విద్యార్థులను విద్యలో తీర్చిదిద్దుటకు రాష్ట్రంలో విద్యార్థులు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే చిన్న చూపు కాకుండా ఉన్నతమైన చూపుగా చూడాలన్నదే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పం అన్నారు. ఆ సంకల్పం నిర్ణయమునే ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ విప్లవానికి నాంది పలికారు. విద్యార్థులు తలరాతలు మారాలంటే చదువు అనే ఒక ఆస్తి ద్వారానే మారుతుందని ఆయన కొనియాడారు. కనిగిరి మండలం ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు నేడు పథకం ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాల రూపురేఖలు మార్చేశారన్నారు. కార్పొరేట్ ధీటుగా విద్యాబోధన అందాలని చర్యలు తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు తన్నీరు హరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురిచేడులో భయపెడుతున్న వింత వ్యాధి?

ఒక మహిళ మృతి
చికిత్స పొందుతున్న మరో ముగ్గురు

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడులో వింత వ్యాధి వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. స్క్రబ్ టైఫస్ లేదా బుష్ టైఫాస్ అనే ప్రమాదకరమైన వ్యాధి నివాస పరిసరాల ప్రాంతాలలో ఉన్న చెట్లు ఈ చెట్ల మీద ఉండే ఓరియాంటీయా సుశుగాముసి అనే బాక్టీరియా ద్వారా సోకే ఈ స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకుతుంది. ఇప్పటికే కురిచేడులో ఓ యువతి మృతి చెందగా మరో ముగ్గురు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. గుంటూరులో పలువైద్యశాలలో మరికొందరు చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. చెట్ల పూల మీద ఉండే సుశుగాముషి అనే బాక్టీరియా మానవుని శరీరం పైకి చేరి నిదానముగా లోపలకు ప్రవేశిస్తుంది. తొలుత జ్వరము తలనొప్పి దగ్గుతో బాధపడతారు. ఆ తరువాత శరీరంపై బొబ్బలు వస్తాయి. సాధారణ ఫ్లు జ్వరము అని అశ్రద్ధ వహిస్తే మొదట కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంది. సరైన వైద్యము సకాలంలో జరగకపోతే మెదడు వరకు బ్యాక్టీరియా సేరి మూర్ఛ వచ్చి మరణం అంచులు దాక పోయే ప్రమాదముంది. అయితే ఇది ఒకరి నుండి మరొకరికి వచ్చే అవకాశం లేకపోవడం ఒక్కటే కొంత ఊరట కలిగించే అంశము. కురిచేడు దర్గా బజార్లో నివాసం ఉండే ఓ మహిళ ఈ వ్యాధి బారిన పడి మృతి చెందింది. ఈమె వినుకొండ లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకున్న ప్రాణాలు దక్కలేదు. మరో ముగ్గురు వ్యాధి బారిన పడి చికిత్స తీసుకుంటున్నట్లు స్థానిక ప్రాథమిక వైద్యశాల డాక్టర్ పర్ణప్రవీణ్ తెలిపారు. బాధితుల వివరాలు సేకరించేందుకు సర్వే చేస్తున్నామని వైద్య అధికారి తెలిపారు.

వాయిద్య విద్వాంసుడు నిట్టూరి సుబ్బరాయుడు ఇక లేరు

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని స్థానిక అంకాలమ్మ తిప్పకు చెందిన నాయీ బ్రాహ్మణులు నిట్టూరి సుబ్బరాయుడు అకాల మరణం కంభం వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన వాయిద్య విద్వాంసుడుగా రాష్ట్రంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ఆయన వాయిద్యంలో బంగారు కంకణం బహుమతిగా సాధించారు. ఆయన దగ్గర వాయిద్యం నేర్చుకోవాలి అంటే కంభంలో ఇంటింటికి వెళ్లి భిక్షాటన చేసి ఆ భోజనం చేసి వాయిద్యం నేర్చుకోవాలి. ఇది ఆయన సిద్ధాంతం. అలా చాలా మంది ఆయన దగ్గర వాయిద్యం నేర్చుకొని ప్రయోజకులు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని పలువురు కోరుకుంటున్నారు.

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-చీరాల : కనిగిరిలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం పది గంటలకు పట్టణంలోని శివనగర్ కాలనీలో గల సద్గురు దత్త పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి గ్రామస్వాన్ని ప్రారంభించారు. కనిగిరి పట్టణంలోని పురవీధుల గుండా వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు గ్రామోత్సవం కొనసాగింది. ఏపీ తెలంగాణ తమిళనాడు నుంచి సంగీత కళాకారులు, నాయి బ్రాహ్మణ సంగీయులు, వివిధ రంగాలలో ఉన్న నాయి బ్రాహ్మణ సంగీయులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిపారవశంతో వేడుకలను నిర్వహించారు. సాయంత్రం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రెండు గొప్ప నాదస్వర కచేరీలు నిర్వహించి,ఈ ఉత్సవాలలో పాల్గొన్న సంగీత కళాకారులను ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఎం విజయలక్ష్మి సుబ్బరాయుడు దంపతులు, ఏపీ నాయి బ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు,ఏపీ నాయి బ్రాహ్మణ గౌరవ సలహాదారులు డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, చీరాల కామాక్షి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ తాడివలస దేవరాజు, నాయి బ్రాహ్మణ యువజన నాయకులు గోనుగుంట వేణులు హాజరై వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో ఇంత ఘనంగా శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు, గొప్ప నాదస్వర కచేరి నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాకారులకు, ఉత్సవ కమిటీకి అభినందనలు తెలిపారు. నాదస్వర కచేరిలో తమిళనాడుకు చెందిన ప్రముఖ సంగీత కళాకారులు మనివన్నన్, ఆర్‌జిఏ శివరామ గణేషన్, ఎం సెల్వకుమార్, కే మల్లికార్జునలు పాల్గొని సంగీత ప్రియులను అలరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పతకమూరి రాంబాబు, రాజమహేంద్రవరపు మురళి, ఉత్సవ కమిటీసభ్యులు చెరుకూరి బాలరంగయ్య, చింతలపూడి తిరుపాలు, కనిగిరి మనోహర్, పచ్చవ చంద్రశేఖర్, గోపిశెట్టి బాల చెన్నారావు, ద్రోణాదుల మధుసూదన్‌రావు, గొబ్బూరి నారాయణ, ఉప్పలపాటి వెంకట నారాయణ, ఈదర శ్రీనివాసులు, గగనపల్లి వెంకటేశ్వర్లు, చలంచర్ల రాంబాబు, రాచర్ల వెంకటనారాయణ, డాక్టర్ గోలి వెంకటకృష్ణ, భీమవరపు వెంకటేశ్వర్లు, నాధస్వర కచ్చేరిల నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

విశాలాంధ్ర-చీరాల : విభిన్న ప్రతిభావంతులైన వారికి చిన్నారులు సాయం అందించినందుకు ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ వారిని అభినందించారు. ఆరోను ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ది బ్లైండ్ వారు వికలాంగులకు చేయూత అందించాలని తాము పడిన బాధలను తమలాంటి వికలాంగులు పడకూడదనే సదాశయంతో వికలాంగుల చేత నడపబడుతున్న సంస్థ అని గురువారం పాఠశాలలో జరిగిన సమావేశంలో అన్నారు. పాఠశాల తరపున 20,900 నగదును సేకరించి విద్యార్థులు తమ సేవాభావాన్ని చాటుకున్నారన్నారు. అత్యధికంగా సాయపడిన చిన్నారుల్ని సర్టిఫికేట్, మెమెంటోలతో సత్కరించారు. తదనంతరం నగదు మొత్తాన్ని సొసైటీ నిర్వాహకులకి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి చంద్రశేఖర్, వై గాంధీ, మాధవి, సుశీల, బషీరా, శివ ప్రసాద్, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి పాల్గొన్నారు.

కొండ చిలువ కలకలం

విశాలాంధ్ర-తర్లుపాడు : కలకలం రేపిన కొండచిలువ సంఘటన మండలంలోని బుడ్డపల్లి సమీపాన ఉన్న పొలాలలో తిరుగాడుతూ కనిపించింది. దీన్ని చూసిన గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో గ్రామస్తులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో స్నేక్ క్యాచర్ అయిన నిరంజన్ కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని అతి చాకచక్యంగా సుమారు 9 అడుగుల పొడవున్న కొండ చిలువను పట్టుకున్నారు. దీంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం స్నేక్ క్యాచర్ నిరంజన్ కుమార్ మాట్లాడుతూ పగలే స్థానికులు ఈ పామును గమనించడంతో ప్రమాదం తప్పిందని అన్నారు. రాత్రుల సమయమైతే గ్రామంలోకి చొరబడేదన్నారు. ప్రస్తుతం ఈ కొండచిలువను వెంటనే అడవిలో వదిలివేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఏవైనా ప్రమాదకరమైన విష సర్పాలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తేవాలని నిరంజన్ కుమార్ తెలిపారు.

పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని పడమర కట్టకింద పల్లె పంచాయతీలోని దొడ్డ వెంకటపల్లి గ్రామంలో మండల పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ షేక్ మునీర్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం గురువారం జరిగింది. శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ముఖ్యఅతిథిగా మార్కాపురం డివిజన్ పశు సంవర్థక శాఖ అధికారి పి వెంకటసుబ్బయ్య, సిఎస్ పురం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ రమేష్‌లు పాల్గొని సీజనల్ వ్యాధులు పట్ల రైతులకు అవగాహన కల్పించారు.

ప్యాడ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-రాచర్ల : మధు అనే యువకుడు పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా 10వ తరగతి విద్యార్థులకు 60 ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఎంఆర్ సేవా సంస్థ సేవా కార్యక్రమాలను చూసి అభినందిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపిపి చిట్టెం యాలిషమ్మ, సీనియర్ పాత్రికయులు చిట్టెం మార్క్, మధు, బాబావలీ, మణికంఠ గౌడ్, రంగ నాయకులుగౌడ్, చిన్నీ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మాగులూరి శ్రీకాంత్, ఉదయ్ న్యూస్ రిపోర్టర్ షేక్ ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనల పాటించండి

విశాలాంధ్ర-పీసీపల్లి : పోలీస్ శాఖ ఆంక్షలను పాటిస్తూ నిబంధనల మేరకే న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఎస్సై ఏ నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. మండలంలో నేటి నుండి డిసెంబర్ 31 వరకు రాత్రి సమయంలో మద్యం సేవించి వాహనాలు నడిపినా బైకులకు సైలెన్సర్లు తీసివేసి పెద్ద పెద్ద శబ్దాలతో అలజడులు సృష్టించినా డిసెంబర్ 31 రాత్రి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదు చేయడం జరుగు తుందని మండల ఎస్సై నాగేశ్వరరావు తెలియజేశారు. బైక్‌లపై ముగ్గురు వ్యక్తులు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలియజేశారు.

బడుగు బలహీనవర్గాల పక్షం 'విశాలాంధ్ర'

క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : 2023 నూతన సంవత్సర యర్రగొండపాలెం విశాలాంధ్ర జాతీయ దినపత్రిక ప్రచురించిన నియోజకవర్గ క్యాలెండర్‌ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ గురువారం యర్రగొండపాలెంలోని ఆయన అతిథి గృహంలో ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం, రైతుల కోసం, కార్మికుల కోసం వామపక్ష భావజాలం తోనే 'విశాలాంధ్ర' 70 సంవత్సరాలు నడిచిందంటే విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో 'విశాలాంధ్ర' మార్కాపురం ఆర్సీ ఇంచార్జీ ఎన్వీ రమణ, యర్రగొండపాలెం రిపోర్టర్ పిడికిటి వెంకట నారాయణ, పుల్లల చెరువు రిపోర్టర్ జి.గురు నాథం, త్రిపురాంతకం రిపోర్టర్ శేషు, సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, వైసీపీ నాయకులు పెద్దినేని రమణయ్య పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి : 'విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలండర్‌ను గురువారం కూకట్ల కన్వెన్సన్ నందు జరిగిన కార్యక్రమంలో శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు వరప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు దేసు పద్మేష్, కన్నెబోయిన అనంతలక్ష్మీ, మండల వైసీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్‌లు గుంజి కోటేశ్వరరావు, యేజెండ్ల నాగరాజు, కొత్తగొర్ల వెంకటసుబ్బారావు (బాలు) మేడం రమణ, వైసీపీ నాయకులు ఊడత్తు సురేష్,ఈదా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని ఇసుక త్రిపురవరం, మానేపల్లి గ్రామాలలోని రైతుభరోసా కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల ప్రత్యేకాధికారి, డిఎల్డివో బి.వి.ఎస్ సాయికుమార్ ప్రారంభించారు. సాయికుమార్ మాట్లాడుతూ సాధారణ క్వింటా రకం 2040 రూ.గ్రేడ్ ఏ రకం క్వింటా 2060రూ చొప్పున కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. వ్యవసాయాధికారి కె.సుధీర్‌బాబు మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ జరిగి వేలిముద్రలు వేసిన రైతులు మాత్రమే వరి ధాన్యాన్ని అమ్ముకొనేందుకు అర్హులని అన్నారు.

దద్దాల చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరించిన బాలినేని

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతునిపాడు జడ్పీటీసీ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త దద్దాల నారాయణ ఒంగోలు పట్టణంలోని గురువారం దద్దాల చారిటబుల్ ట్రస్ట్ 2023 న్యూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి. సంతనూతలపాడు ఎమ్మెల్యే టి.జే.ఆర్. సుధాకర్ బాబు దరిశి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దద్దాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కనిగిరి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు పేదవారికి సాయం చేయటం చాలా మంచి విషయమని కొనియాడారు. అనంతరం దద్దాల నారాయణ మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్టు ద్వారా కనిగిరి నియోజక వర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తూ నాకు చేతనైన కాడికి ట్రస్ట్‌ను ముందుకు తీసుకెళ్తానని దద్దాల చెప్పారు. పలువురు పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలో ఎంపీయూపీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జగనన్న ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల బీసీ సెల్ అధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్. ఆవులయ్య యాదవ్ మాట్లాడుతూ దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను నేటికీ అంతకుమించి మెరుగ్గా పిల్లలకు ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన, విద్యా కానుక ద్వారా పిల్లలకు మంచి యూనిఫామ్, నోట్ బుక్స్, మధ్యాహ్నం భోజనం పథకం కింద మంచి భోజనాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ నాగ మల్లీశ్వరి మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రిగా వచ్చిన రోజే పిల్లల భవిష్యత్‌కు మంచి పునాది పడిందని అంతేగాక దేశంలో ఎక్కడ లేని విధంగా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను టెక్నాలజీ పరంగా ముందుకు నడిపిస్తున్నారని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎనిమిదో తరగతి విద్యార్థులకు జగనన్న అందించిన ట్యాబ్‌లను విద్యార్థులకు పంపిణీచేసి, మధ్యాహ్న పిల్లలు తినే బోజనాని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్ సర్పంచ్ నాగ మల్లీశ్వరి విద్యాకమిటీ చైర్మన్ వేంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వర్లు, స్కూల్ స్టాఫ్, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్స్, గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మార్కాపురం బాక్సర్లు జాతీయస్థాయికి ఎంపిక

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురంనకు చెందిన బాక్సర్స్ ఇటీవల గుంటూరు నందు నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో కె.వంశీకృష్ణ 86 కె.జి, పిక్కిలి రమేష్ 65కెజిలలో బంగారు పతకాలు సాధించి, జనవరి 2 నుండి 10వ తేదీ వరకు హరియాణ రాష్ట్రములోని రోహతక్ జిల్లాలో మహర్షి దయానంద విశ్వవిద్యాలయంలో జరిగే ఆల్ ఇండియా యూనివర్సిటీ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక అయ్యారు. ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణును నాగార్జున యూనివర్సిటీ అధికారులు స్పోర్ట్సు ఆథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్‌గా నియమించారు. క్రీడా కారులను, కోచ్‌లను ప్రకాశం జిల్లా చీఫ్ కోచ్ రాజరాజేశ్వరి, స్టెఫ్ సీఈఓ బాబురావు, శ్రీ కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవాసంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు పిన్నిక నాగేశ్వరరావు, గంగిశెట్టి కిరణ్, కాళంగి శ్రీను, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, ట్రెజరర్ లు బి.సుబ్బారావు, ఉదయ్ రాజ్, లూమెన్ రాజులు అభినందించారు.

సైన్స్ ఆధ్యాత్మిక మేళవింపుతో ఫలితాలు

విశాలాంధ్ర-చీరాల : సైన్సు, ఆధ్యాత్మికత మేలవింపుతో అద్భుతమైన ఫలితాలు వస్తాయని చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ అన్నారు. కోల్‌కతాకు చెందిన ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన భారతదేశ బస్సు యాత్రలో గురువారం చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకుంది. పుస్తక ప్రదర్శనతో పాటు విద్యార్థులకు సైన్సు, ఆధ్యాత్మికత మేలవింపుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్‌తో పాటు ఆధ్యాత్మిక భావన వలన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత వంటివి అలవడతాయన్నారు. భగవాన్ భక్తి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కే శివశంకరరావు మాట్లాడుతూ సమాజంలో సైన్స్ లేకుంటే ఆ వ్యవస్థ అవిటితనంతో ఉన్నట్లేనని, ఆధ్యాత్మికత లోపిస్తే అంధత్వం అలముకున్నట్లేనని అన్నారు. కలకత్తా నుంచి వచ్చిన ఇస్కాన్ ప్రతినిధులు ఏర్పాటు చేసిన బస్సులో వివిధ పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, సహాయ ఆచార్యులు, విద్యార్ధులు, ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛను ఇవ్వాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని అర్హులైన వారందరికీ పింఛన్ అందేలా చూడాలని దోర్నాల మండల బిజెపి కన్వీనర్ సూరవరం గండి వీరారెడ్డి, ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాసర్‌రెడ్డికి, మరియు విద్యుత్ శాఖ అధికారి గోపికి వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలో కొంతమందికి అర్హత ఉన్న పింఛన్ తొలగించారని, అలాగే కరెంట్ బిల్లు 300 యూనిట్లు అధికంగా కాల్చారని, బడుగు బలహీన వర్గాల వారికి, ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు తొలగించటం, ఏదో ఒక ఏదో ఒక చాకు చూపించి పింఛన్లు తొలగించడం, చాలా ఇబ్బందిగా ఉందని బిజెపి నాయకులు అధికారుల ముందు వాపోయారు. కనుక స్పందించి అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్క పేదవారికి పింఛను అందేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బొచ్చు మల్లారెడ్డి, సయ్యద్ కాశింపి రా, అల్లురెడ్డి పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం తనిఖీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోట గ్రామంలో వ్యవసాయ సిబ్బంది చేపట్టిన వరి పంట కోత ప్రయోగాన్ని వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ గురువారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రయోగం ప్రకారం ఎకరాకు 30 బస్తాలు దిగుబడి రావచ్చని అంచనా వేయటం జరిగిందన్నారు. ఈ ఏడాది మండలంలో వరి పంటలో 18 ప్రయోగాలు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట వ్యవసాయ సహాయకులు విన్నీబాబు, బీమా ప్రతినిధి శంకర్, రైతులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పరిశీలన

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని మంగినపూడి పంచాయతీ పరిధి అనంతవరం గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. 23 సర్వే నంబర్లలో 170 ఎకరాలకు సిబ్బంది చేపట్టిన సర్వే పనులపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ రీ సర్వే వలన భూముల రికార్డుల్లో తప్పులను సరి చేస్తామని, రైతులు ఆందోళన చెందకుండా తమ వద్ద గల పట్టా పత్రాలను సిబ్బందికి చూపించి సహకరించాలంటూ రైతులకు అవగాహన కల్పించారు. ఆర్ఐ నాగార్జునరెడ్డి, వీఆర్ఓ గాలయ్య, సర్వేయర్ నాగసుధా ఉన్నారు.

మృతుల కుటుంబాలకు టీడీపీ నేతల సంతాపం

విశాలాంధ్ర-వెలిగండ్ల : కందుకూరులో జరిగిన బహిరంగ సభలో అపశృతి సంభవించి 8 మంది మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి జరిగిన పరిణామం పట్ల దిగ్భ్రాంతి కలిగించిందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు టిడిపి వెలిగండ్ల మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని టిడిపి కార్యాలయంలో మృతుని కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బహిరంగ సభకు విచ్చేసి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎనిమిది మందికి పార్టీ యావత్తు సానుభూతి తెలియజేస్తున్నామని పార్టీకి వారు చేసిన త్యాగం మరువలేనిదని వారి కుటుంబాలకు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు 10 లక్షలు ఇస్తామని ప్రకటించడం ఆయన ఉదార స్వభావంను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, యద్దనపూడి సాల్మన్ రాజ్, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కారేంపూడి వెంకటేశ్వర్లు, ఆవులు మాలకొండారెడ్డి, పోకుల పుల్లారెడ్డి, రావి గురుస్వామి, పెరుగు శివ, మల్లెల అంకయ్య, మన్నేపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

యల్లమందారెడ్డికి నివాళులు

విశాలాంధ్ర-తాళ్లూరు : ముండ్లమూరు మండలం మారెళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు యల్లమందారెడ్డి వర్ధంతిలో తాళ్లూరు మండల వైసీపీ నేతలు, నాయకులు పాల్గొని గురువారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, శ్రీ సరస్వతీ విద్యా సంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి, తదితరులు పాల్గొని యల్లమందారెడ్డి చిత్రపటం వద్ద పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేశావలి, బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, ముండ్లమూరు ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి రత్న రాజు, తాళ్లూరు మండల వైసీపీ నాయకులు పులి బ్రహ్మారెడ్డి, బొద్ది కూరపాడు మాజీ సర్పంచ్ పులి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు పాడిబేలర్‌తో పని సులభం

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులకు వ్యవసాయంలో పాడి బేలర్ యంత్ర పరికరం ద్వారా పని సులభతరం అవుతుందని మండల వ్యవసాయాధికారి బి ప్రసాదరావు అన్నారు. మండలంలోని మాధవరం గ్రామంలో గురువారం ఆయన పాడీ బేలర్ పనిచేసే విధానాన్ని పరిశీలించారు. రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులకు తక్కువ శ్రమతో వ్యవసాయ కూలీల కొరతను గుర్తించి వాతావరణ పరిస్థితులకు బట్టి సమయానికి పని సులభతరం కావడానికి పాడి బేలర్ యంత్ర పరికరం ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. దీనివల్ల ఎక్కువమంది వ్యవసాయ కూలీల అవసరం లేకుండా వరి చెత్తను కట్టలు కట్టి తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ వరి చెత్తను నిలువ చేసుకోవచ్చని, దీనివల్ల రైతులకు సమయం, ఖర్చులు కలిసివస్తాయని ఆయన అన్నారు.

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, బదిలీలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం స్థానిక మెయిన్ స్కూల్‌లో మండల శాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సీఎస్‌పురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి జె యస్ ఆనంద్ మాట్లాడుతూ బదిలీలకు సంబంధించి అన్ని రకాల ఖాళీలు చూపాలని, ఖాళీ పోస్టులకు వెంటనే డియస్సి ప్రకటించాలని కోరారు. సమావేశంలో టాక్స్ ఫారాలపై వివరాలు తెలియచేసారు. సమావేశంలో మండల ఏపీటీఎఫ్ నాయకులు డి సుబ్బరాయుడు, పి మాలకొండయ్య, బి.శ్రీనివాసులు, బి.రవీంద్ర, చంద్ర శేఖర్, జి.రామకృష్ణ, జి మల్లికార్జునరాజు, బి శివప్రసాదా చారి, సీహెచ్ సునీతాదేవి, గాంధీ, ఎలికా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల తనిఖీ

విశాలాంధ్ర-మర్రిపూడి : మండలంలోని కెల్లంపల్లి అగ్రహారం రేషన్ దుకాణం డిఎస్ఓ గ్లోరియా నేడు ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ సరుకు నిలువలను తనిఖీ చేసిన అనంతరం పలువురు కార్డు లబ్ధిదారులతో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సరుకుల పంపిణీలో అవకతవకలుంటే చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంటి షేర్ షాజీరా తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు చికిత్స పొందుతూ మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న గుంటూరు శ్రీనివాసులు (53) మృతి చెందారు. ఈయన 27వ తేదీ రాత్రి కార్యాలయంలో విధులు ముగించుకొని మోటార్ బైక్‌పై స్వగ్రామమైన పొదిలికి వస్తుండగా అద్దరోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన శ్రీనివాసులు గుంటూరు ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీనివాసులు మృతి పట్ల మండల తహశీల్దార్ ప్రసాదరావు, మండల సర్వేయర్, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నీటి సంఘం మాజీ అధ్యక్షులు పాలపర్తి మృతి

విశాలాంధ్ర-పామూరు : పంచాయతీ పరిధిలోని గోపాలపురంనకు చెందిన మాజీ నీటి సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాలపర్తి వెంకట నరసయ్య గురువారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. మండల టిడిపి నాయకులు, మాజీ జెడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి చౌదరి, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉప్పల పాటి హరిబాబు, సయ్యద్ అమీర్ బాబు లు వెంకట నరసయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.